సాక్షి 24|7
తూర్పుగోదావరి
శనివారం 24-3-2018

## నీటి సంరక్షణపై సదస్సు



ప్రిన్సిపాల్ ప్రసాద్‌రాజు

బాలాజీచెరువు: జేఎన్‌టీయూకే సివిల్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా శుక్రవారం నీటి సంరక్షణతో పాటు ప్రకృతిని కాపాడే విధానం అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సులో ముఖ్య అతిథిగా జేఎన్‌టీయూ కాకినాడ ప్రిన్సిపాల్ జీవీఆర్‌ప్రసాద్‌రాజు హాజరై ప్రతి మనిషికి రోజుకు 20 లీటర్ల మంచినీరు అవసరమని, ప్రపంచంలో 2.1 బిలియన్ల ప్రజలకు శుద్ధమైన నీరు అందడంలేదన్నారు. 2050 నాటికి 30 శాతం నీటి ఎద్దడి ఏర్పడుతుందని, 80 శాతం నీరు పర్యావరణంలో కలుస్తుందని, నీటిని శుద్ధి చేసే విధానం వల్ల నీటిఎద్దడి ఎదుర్కోవలసి వస్తుందన్నారు. యూనివర్సిటీ ఎఫ్‌యూఆర్ డైరెక్టర్ శ్రీనివాసులు, స్పోర్ట్స్ డైరెక్టర్ జి.అబ్బయ్య, సివిల్ విభాగాధిపతి డాక్టర్ స్వరూపారాణి పాల్గొన్నారు.

తూర్పు గోదావరి
వార్త



శనివారం 24, మార్చి 2018
8 పేజీలు

## జేఎన్‌టీయూలో ప్రపంచ జలదినోత్సవం

**కాకినాడ సిటీ, మార్చి 23, ప్రభాతవార్త:** జేఎన్‌టీయూకే సివిల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో ప్రవంచ జలదినోత్సవం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యూసిఈకె ప్రిన్సిపాల్ జివిఆర్ ప్రసాదరాజు హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యమని, నీరు నకలకోటికి జీవనాధారమన్నారు. ప్రతిమనిషికి రోజుకు 20లీటర్ల నీరు అవసరమన్నారు. ప్రపంచంలో 2.1 బిలియన్ల మందికి శుద్ధమైన నీరందడం లేదని 2050నాటికి 30శాతం నీటిఎద్దడి ఏర్పడుతుందన్నారు. 1.8బిలియన్లమంది కలుషిత నీటిని వాడుతున్నారని, 80శాతం వృధానీరు వర్యావరణంలో కలుస్తుందన్నారు. నేచర్‌బేస్డ్ సొల్యూషన్స్ ద్వారా దారిద్ర్య నిర్మూలన, మంచి ఆరోగ్యం, మంచినీరు, కాలుష్య రహిత వాతావరణం పెంపొందించడానికి అధ్యాపకులకు, విద్యార్థులకు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. అనంతరం ప్రపంచ జలదినోత్సవ పోటీల్లో విజేతలకు బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఎఫ్‌యుఆర్ డైరెక్టర్ వి.శ్రీనివాసులు, విభాగాధిపతి ఎం.స్వరూపరాణి తదితరులు గేమ్స్ ఏడీ జి.అబ్బయ్య, సివిల్ ఇంజనీరింగ్ పాల్గొన్నారు.




జ్యోతి ప్రజ్వలన చేస్తున్న జీవీఆర్ ప్రసాదరాజు